క్లుప్తంగా

వైభవంగా నాగాశ్వని అమ్మవారి ఉత్సవాలు


నాగాశ్వని పేరంటాలమ్మ తల్లి

దెందులూరు: జిల్లాలో పేరు పొందిన గ్రామ దేవత నాగాశ్వని పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు ముగిశాయి. బుధవారం అమ్మవారి ఆలయ కమిటీ నిర్వాహకులు పూజారి అన్నవరం దుర్గ, పూజారి శ్రీనివాసరావు, కనకదుర్గ దంపతులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు, ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి అన్నవరం, పూజారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభోత్సవం, నిర్వహణ, అగ్నిగుండం, కార్యక్రమాలు విజయవంతానికి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీకి, గాలాయగూడెం గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

పెదపాడు: నా భర్తకు రక్షణ కల్పించాలంటూ పెదపాడు పోలీసులకు ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదిదారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపాడు మండలంలోని వసంతవాడకు చెందిన టీ గిరిజారమణ భర్త కొండపల్లి కోటిరెడ్డి(గిరి) అదే గ్రామానికి చెందిన షేక్ సుభానికి రూ.25వేలు ఇవ్వాల్సి ఉండగా దీనిపై మాట్లాడుదామంటూ హనుమాన్ జంక్షన్‌కు పిలిచి కొట్టి గాయపర్చారని తెలిపారు. ఈ విషయమై హనుమాన్ జంక్షన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఈలోగా మా ఇంటిపై సుభానితో పాటు 20మంది వ్యక్తులు వచ్చి నానా దుర్భాషలాడుతూ చంపేస్తామంటూ బెదిరించారని ఈ విషయంపై నా భర్తకు రక్షణ కల్పించాలని గిరిజారమణ కోరారు. దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పెదపాడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గిరిజా రమణ తెలిపారు.

గ్రామాల్లో ఘనంగా మే డే వేడుకలు

పెదవేగి : మే డే సందర్భంగా పెదవేగి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కవగుంట, లక్ష్మీపురం పెదవేగిలో సీఐటీయూ జెండాలు ఎగరవేశారు. కవ్వగుంట, పెదవేగిలో మేడే వేడుకలు నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు మా ఊరి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు బైగాని రమేష్, మండల కార్యదర్శి పి ప్రసాద్ సొసైటీ అధ్యక్షుడు తిప్ప పట్ల ఆంజనేయులు, అంగన్‌వాడీ అధ్యక్షుడు తాతా కృష్ణవేణి, పంచాయతీ వర్కర్స్ అధ్యక్షుడు టి గంగరాజు, ఆశా వర్కర్స్ కనక వల్లి పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

భీమడోలు: మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ద్వారానే కార్మిక హక్కులు పరిరక్షింపబడతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు. భీమడోలు జంక్షన్‌లో బుధవారం సీఐటీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షురాలు జి.స్వర్ణకుమారి జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా మే డే వేడుకలు

దెందులూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగానికి మరింత తోడ్పాటు, అభివృద్ధి, భద్రత, కల్పించాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాకర్ల శ్రీను అన్నారు. దెందులూరుతో పాటు గ్రామాల్లో బుధవారం మే డే వేడుకలు నిర్వహించారు. తొలుత దెందులూరులో బస్టాండ్ సెంటరు వద్ద కార్మిక సంఘం స్తూపం వద్ద రాష్ట్ర కమిటీ సభ్యుడు కాకర్ల శ్రీను పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు నెహ్రూబాబు, చేయూత ఏలూరు టౌన్ అధ్యక్షులు ఉద్దండం పైడిరాజు, దెందులూరు అధ్యక్షుడు ఇందుపల్లి నాగరాజు, నాయకులు రామానుజ బాబు, సంఘ సభ్యులు ఉన్నారు.

సమాజ హితమే మానవత లక్ష్యం

భీమడోలు: సమాజ హితమే మానవత లక్ష్యమని జిల్లా శాంతి రథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు అన్నారు. మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమడోలు జంక్షన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సభ్యులు గోనుగుంట రమణశంకర్ ఆర్థిక సాయంతో మజ్జిగ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల చైర్మన్ గుల్ల నూకరాజు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ రామిశెట్టి గంగాధరరావు, జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటి డైరెక్టర్ టీవీ ఉమామహేశ్వరరావు, .జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ ప్రసాద్, మండల కోశాధికారి గుల్ల అప్పారావు, టీచర్ మండే సుధాకర్, పెద్దలు గంధం వెంకట్రావు, చిలపర్తి ఆదినారాయణ, డి.రాజేష్, జిల్లా సత్తిబాబు పాల్గొన్నారు.

శ్రవణ నక్షత్ర విశేష పూజలు

భీమడోలు: దేవాదాయధర్మశాఖ పరిధిలో గుండుగొలను వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామి వార్లకు ప్రీతికరమైన శ్రవణం నక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి క్షీరాభిషేకం చేసారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వగ్వాల మీనాకుమారి, అచ్యుతరామారావు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని సుందరంగా ముస్తాబు చేసారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

రైతులకు వరం.. వైఎస్సార్ జలకళ

- మెట్ట ప్రాంతంలో సిరులు కురిపిస్తున్న పంటలు
- వర్షాల కోసం ఎదురు చూడనవసరం లేదు


సానిగూడెంలో వైఎస్సార్ జలకళ పథకంలో బోరు వేస్తున్న దృశ్యం


వైఎస్సార్ జలకళలో వేసిన బోరును ప్రారంభిస్తున్న దృశ్యం

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం మెట్ట పొలాల్లో సిరులు పంటలు పండేలా చర్యలు చేపట్టి రైతులందరికీ వెన్నుదన్నుగా నిలిచింది. వర్షాలపై ఆధారపడిన రైతులకు వరుణుడు కోసం ఎదురు చూసే కష్టాల తప్పించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ జలకళ పథకాన్ని తెచ్చింది. దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి బోరు వేయించుకోలేని చిన్న, సన్న కారు రైతులకు జలకళ పథకం ఎంతో ఉపయోగపడింది. బోరులతో పాటు విద్యుత్ మోటార్లు, విద్యుత్ కనెక్షన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం కింద ఒక్కొక్క రైతుకు సుమారు రూ. 4 లక్షల వరకు ప్రయోజనం చేకూరింది.

పారదర్శకంగా జలకళ పనులు

వైఎస్సార్ జలకళ పథకం రైతులకు వరంగా మారింది. గ్రామాల్లో బోర్లకు వీఆర్వోల అనుమతి పొందాక గనుల శాఖాధికారులు తనిఖీ చేస్తారు. తదనంతరం డ్వామా ఏపీడీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా పనులు జరిగాయి. జాతీయ ఉపాధి హామీ పథకంలో భూగర్భజలాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో బోర్లు విజయవంతంగా పనిచేస్తున్నాయి.

ఉచితంగా విద్యుత్ కనెక్షన్

వైఎస్సార్ జలకళ కింద తవ్విన వ్యవసాయ బోర్లకు కూడా ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు తగు చర్యలు చేపట్టారు. దీంతో రైతులు విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు మంజూరు కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది.

నాడు– నేడు

గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తల పొలాల్లో మాత్రమే బోర్లు వేశారు. వాటికి విద్యుత్ కనెక్షన్లు, పంపు సెట్ల ఊసే లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రామాణికంగా రైతులకు బోర్లు మంజూరు చేశారు. బోరు తవ్వకం మొదలు పొలంలో నీరు పారించే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంది. విద్యుత్ కనెక్షన్లతో పాటు మోటార్లను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది.మొత్తం 233 బోర్లు నియోజకవర్గంలో రైతులు వైఎస్సార్ జలకళ పథకంలో రైతులు వేయించుకున్నారు.

జగనన్న ఇచ్చిన వరం



నా పొలంలో బోరు వేసుకోవాలని చాలాసార్లు అనుకున్నా. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సాధ్యపడలేదు. పొలం ఉండి కూడా సాగుచేయలేని పరిస్థితి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాకు వరంలా వైఎస్సార్ జలకళ పథకం అమలు చేస్తున్నారు. బోరు వేయడంతోపాటు మోటారు, విద్యుత్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చారు.

– మాగంటి నాగరాజు, రైతు, దెందులూరు

పేద రైతులకు ఎంతో మేలు



పేదలందరికీ వైఎస్సార్ జలకళ పథకంలో ఉచితంగా బోరువేయడం, విద్యుత్ మోటారు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం ఎంతో మేలు కలిగింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పేదల రైతుల కుటుంబాలకు భద్రతతోపాటు వ్యవసాయాభివృద్ధికి దోహద పడింది. వర్షాలకోసం ఎదురుచూడకుండా బోరు ఆధారంగా పంటలు సాగు చేసుకుంటున్నాం.

– కూరంశెట్టి సత్యనారాయణ, రైతు, దెందులూరు

నియోజకవర్గంలో జలకళ పథకంలో వేసిన బోర్లు	
దెందులూరు మండలం	140
పెదవేగి మండలం	65
పెదపాడు మండలం	28

వైఎస్సార్ సీపీ పాలనలోనే మహిళాభివృద్ధి


పోతునూరులో ప్రచారం నిర్వహిస్తున్న వెంకటలక్ష్మి, శ్రీవల్లి తదితరులు

దెందులూరు: ప్రజలందరితో పాటు మహిళలకు అన్ని రకాలుగా భద్రత, భవిష్యత్తు, అభివృద్ధి, సంక్షేమం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరిమణులు క్రొత్తపల్లి వెంకటలక్ష్మి, శ్రీ వల్లి అన్నారు. బుధవారం పోతునూరులో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ పార్టీ అభ్యర్థులకు విజయాన్ని అందించాలని కోరారు. ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సున్నా ఆశీర్వాదం, ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తలారి రామకృష్ణ,మండల రైతు విభాగం కార్యదర్శి బ్రటాజు సత్యనారాయణ, డీబీఆర్‌కే చౌదరి, రమేష్, బుద్ధా అర్జున, బీశెట్టి నూకరాజు, ఏసు, లింగాల రవి, గృహసారథులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు

కొఠారు అబ్బయ్యచౌదరి విస్తృత ప్రచారం


పెదపాడు మండలంలోని వసంతవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు

పెదపాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరిగిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని వసంతవాడ, గోగుంట, రాజుపేట, పాతపెదపాడు, పునుకొల్లు, తోటగూడెం, పసుకొల్లు గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్బయ్యచౌదరికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నీరాజనాలు పలికారు. యువత మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ మహిళలకు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అందించనున్నట్లు చెప్పారు. వాహన దారులకు వాహన మిత్ర పథకంలో ఏటా రూ.20వేలు లబ్ధి చేకూరుతుందన్నారు. అమ్మఒడి పథకంలో రూ.17వేలు అందించనున్నట్లు చెప్పారు. రైతులకు రైతుభరోసా పథకంలో రూ.16వేలు అందిస్తున్నట్లు చెప్పారు. అమలు కాని పథకాలను చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మాటలు నమ్మవద్దని చెప్పారు. నియోజకవర్గంలో కార్యకర్తల అభివృద్ధికి తనవంతు సహాకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యనారాయణ, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్, వసంతవాడ సర్పంచ్ చింతల రమాభారతి ఆనంద్, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి, నాయకులు సంబంగి శ్రావణ్ కుమార్, ముక్కు సత్యనారాయణ, తుమ్మల గోపాల కృష్ణ, ఆమదాల విజయరాజు, దత్తుడు, రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతికుమార్, సీనియర్ నాయకులు పీవీ రావు పాల్గొన్నారు.

ఏపూరులో అబ్బయ్యచౌదరి ప్రచారం

ఏపూరులో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చలుమోలు అశోక్‌గౌడ్, పీవీరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు ముదుగురు సూర్యనారాయణ, దెందలూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, ఎంపీటీసీ బెజవాడ శిరీషా, నాగమల్లేశ్వరరావు, బెజవాడ శేఖర్, బెజవాడ నర్సింహారావు, బెజవాడ సత్యనారాయణ, చోడగిరి భిక్షాలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

పెదవేగి : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి ప్రచారం నిర్వహిస్తారని ఆపార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు అన్నారు. గురువారం ఉదయం అమ్మపాలెం, భోగాపురం, పెదకడిమిలో, సాయంత్రం కొప్పాక, పినకడిమి ప్రచారం చేస్తారని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


దొండపాడులో ప్రచారం చేస్తున్న సీనియర్ నేత రామచంద్రరావు, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు రూరల్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదవేగి మండలం దొండపాడులో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని వివరించారు. బడుగు, బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచారని చెప్పారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రెయినేజీ, తాగు నీటి సౌకర్యం కల్పించారని వివరించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి బాట పట్టిందన్నారు. కుల, వర్గ బేధాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. టీడీపీ, జనసేన నాయకుల అసత్యాలు నమ్మవద్దని సూచించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడితేనే పతకాలు కొనసాగుతాయన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొఠారు రామచంద్రరావు, టీటీడీ బోర్డు సభ్యుడు నెరుసు నాగసత్యం, జెడ్పీటీసీ సభ్యులు పెనుమాక విజయ్‌బాబు, నిట్టా లీలాకాంతం, ఎంపీపీ బత్తుల రత్నకుమారి పాల్గొన్నారు.

సామాజిక సాధికారత సీఎం జగన్‌తోనే సాధ్యం


నిడమర్రు: పత్తేపురంలో జై జగన్, జై బీసీ అంటూ నినాదాలు చేస్తున్న నౌడు రమణ, బీసీ నేతలు

నిడమర్రు: సామాజిక సాధికారిత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌడు రమణ అన్నారు. బుధవారం పత్తేపురంలో ఆయన నివాసంలో పలువురు బీసీనేతలతో ఈనెలలో నిర్వహించే వైఎస్సార్‌సీపీ బీసీ గర్జన ఏర్పాట్లుకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరుగతుల అభ్యున్నతి కోసం 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సర్పంచ్ నుంచి మంత్రి పదవుల వరకూ బీసీలకు పెద్దపీట వేశారన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ మజ్జి శ్రీను, ఓరబోయిన హరిబాబు, గాదె వెంకట రమణ, పాకిన సత్యనారాయణ, కిలపర్తి రుక్మాంధరరావు, చిలపర్తి రామారాయుడు, చీర్ల విష్ణు ప్రసాద్ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ


పెదకడిమిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్ బాషా, ఇతర అధికారులు

పెదపాడు: మండలంలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వై సుబ్బారావు, పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులకు అన్ని రకాల సదుపాయాలు

పెదవేగి : రైతులకు అన్ని రకాల సదుపాయాలను వ్యవసాయశాఖ ద్వారా అందిస్తామని జిల్లా వ్యవసాయాశాఖాధికారి ఎస్‌కే హబీబ్ అన్నారు. బుధవారం పెదవేగి మండలం కొప్పాక సొసైటీ పరిధిలోని పెదకడిమి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హబీబ్ బాషా సందర్శించారు. ధాన్యం కొనుగోలు విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏలూరు ఏడీఏ, పెదవేగి ఏఓ ప్రియాంక, ఆర్‌బీకే సిబ్బంది, సొసైటీ కార్యదర్శి సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించడం చంద్రబాబు నైజం


చెట్టున్నపాడులో వాసుబాబును పూలదండలతో ముంచెత్తిన మహిళలు


గుండుగొలనులో జగనన్న ఫ్లెక్సీతో నినాదాలు చేస్తున్న మహిళలు


కొల్లేరులోని ప్రధాన రహదారిపై కిక్కిరిసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, మహిళలు

- కొల్లేరు వాసులు ఆ ఉచ్చులో పడొద్దు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ


నిడమర్రు: చానమిల్లిలో ప్రజలకు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో వివరిస్తున్న పుప్పాల కన్నబాబు


ఉంగుటూరు: కైకరంలో ప్రచారంలో పాల్గొన్న జెడ్పీటీసీ జయలక్ష్మి, నాయకులు

భీమడోలు: కొల్లేరు వాసులు చంద్రబాబు కూటమి ప్రకటించిన మాయ మేనిఫెస్టో ఉచ్చులో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, కొల్లేరు వాసులకు అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని కొల్లేరు గ్రామాలైన మల్లవరం, చెట్టున్నపాడు, ఆగడాలలంక, కాలింగుపేట, లక్ష్మీపురం, వడ్డిగూడెం, భోగాపురం, గుండుగొలను, పాతూరు, సూరప్పగూడెంలో బుధవారం ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి వాసుబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా అభిమానంతో కొల్లేరు వాసులు, మహిళలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. జనసంద్రంగా తరలి వచ్చి తమ మద్దతు తెలిపారు. ఈ నెల 13న జరిగే సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తనను, కారుమూరి సునీల్‌ను ఆశీర్వదించాలంటూ వాసుబాబు అభ్యర్థించారు. ఎన్నికల హామీలను విస్మరించడం చంద్రబాబు నైజమని గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై నుంచి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జయమంగళ వెంకటరమణ ప్రసంగించారు. జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ మాట్లాడుతూ తాను చంద్రబాబును నమ్మి సర్వం కోల్పోయానని అన్నారు. చంద్రబాబు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే చూస్తారని అన్నారు. కొల్లేరు వాసులకు పూర్వ వైభవం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను కూటమిలోని బీజేపీ పార్టీ నమ్మడం లేదని అన్నారు. 2014లో చంద్రబాబు ప్రకటించిన 650 హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో చంద్రబాబు తాజా మ్యానిఫెస్టోను బీజేపీ దూరంగా పెట్టిందన్నారు. ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. వైఎస్సార్‌సీపీని ఆదరించి ఆశీర్వదిస్తే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం ఖాయమన్నారు. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ సంజీవ్‌కుమార్, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా నాయకులు చిలువూరి సత్యనారాయణరాజు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, రాష్ట్ర డైరెక్టర్ భలే నాగలక్ష్మీ, సర్పంచులు జల్లూరి వెంకట నరసమ్మ, భలే రాంబాబు, దండు శ్రీనివాసవర్మ, వెజ్జు బాలాజీ, పాము సునీత, వెజ్జు భానుదీపిక, గుడివాడ నాగ గౌతమి, దాయం సుజాత, మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీను, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి శ్రీను, మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్, ఆర్‌బీకే చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ,సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీ అంబటి దేవీ, గంటా శ్రీను, పొల్నాటి శ్రీను, దాసరి విజయభాను, ఆల్తి గోపి, వనమాల సుజాత, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, జిల్లా జాయింట్ కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, నాయకులు పందుల మణెమ్మ, మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీను, సైదు గోపాలకృష్ణ, దాయం ప్రసాద్, గుడివాడ సీతారామాంజనేయులు, గొటికల మురళీ, నల్ల శ్రీను, నల్ల శంకర్, డోకల మురళీ, జహీర్, మేడిశెట్టి వెంకటేష్, కుచ్చెర్ల శాంతి రాజు, వనమాల నాగదత్తా, వోరా జయరాజ్, సైదు కరుణాకర్, రాజన్‌రాజు, బుంగా జయరాజ్, భలే కిషోర్, వెజ్జు అన్నవరం, ఏపూరి రాంబాబు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలి

ఉంగుటూరు: కైకరంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ రెండుగుర్తులు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాలగోపి, నాయకులు కొరిపల్లి శ్రీను, ఉసర్పంచి మురళి, ప్రభాకరరావు, చిన్ని, ఎంపీటీసీ పంతులు వెంకన్న పాల్గొన్నారు.

నిరంతర ప్రజాసేవలో వాసుబాబు

ఉంగుటూరు: నిరంతరం ప్రజా సేవకుడు నిస్వార్థపరుడు మా అన్న పుప్పాల వాసుబాబును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తమ్ముడు పుండరీకాక్షుడు (చిన్నబాబు)కోరారు. బుధవారం నల్లమాడు, యర్రమిల్లిపాడులో ఆయన ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, యర్రమిల్లిపాడు సర్పంచి తమ్మిన శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు చాట్రాది శ్రీనివాసరావు, ఏడు గ్రామాల ఇన్‌చార్జులు రాము, మధు, కళ్యవాసు, రాజేష్, దాసరిశ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉంగుటూరులో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటీసీ సందక రాంబాబు తదితరులు వాసుబాబుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రూ. 27 కోట్లతో చానమిల్లిలో అభివృద్ధి పనులు

నిడమర్రు: చానమిల్లి గ్రామాభివృద్ధికి ఐదేళ్లుగా జగనన్న ప్రభుత్వం రూ.27.2 కోట్లు ఖర్చు చేసిందని ఎమ్మెల్యే సోదరుడు పుప్పాల కన్నబాబు అన్నారు. బుధవారం చానమిల్లిలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రచారాన్ని ఆ పార్టీ నేతలు చేపట్టారు.గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లీనిక్ వంటి భవన నిర్మాణాలకు రూ. 3.6 కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మాజీ కన్వీనర్ బేతు రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు గరికిపాటి సాయిరాం, ఎంపీటీసీ కొత్తల సింహాచలం, మాజీ ఎంపీపీ బేతు నాగభూషణం, బేతు సుబ్బారాయుడు, ఉపసర్పంచ్ వెజ్జు నరేష్, బిరదా ఈశ్వరరావు, శేషు తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే వాసుబాబు ప్రచారం

నిడమర్రు: మండలంలో పలు గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. నిడమర్రులోని టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు పెట్రోల్ బంక్ వద్ద నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రచారం ప్రారంభమవుతుందన్నా రు. సాయంత్ర 4.30 గంటలకు తోకలపల్లిలో ప్రారంభించిన ప్రచారం బైనేపల్లి, ఆముదాలపల్లి, పత్తేపురం, దేవరగోపవరం మీదుగా రాత్రి 9 గంటల వరకూ పెదనింద్రకొలను వరకూ కొనసాగుతుందని తెలిపారు.